నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

బాలానగర్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): మరమ్మతుల కారణంగా బీబీఆర్ ఫీడర్ పరిధిలో నేడు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఐడీపీఎల్ విద్యుత్ అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. బాలానగర్ నర్సాపూర్ చౌరస్తా నుంచి బీహెచ్ఈఎల్ ఆర్అండ్‌డీ, అంబికా కాలనీ వరకు గురువారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు కరెంట్ సరఫరా ఉండదన్నారు.

పార్కు అభివృద్ధి పనులు ప్రారంభం



పనులు ప్రారంభిస్తున్న కార్పొరేటర్ సబీహా బేగం

అల్లాపూర్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్ పరిధిలోని గాయత్రీనగర్ కాలనీలో గల మూడు పార్కుల్లో ఒకటైన వాటర్ ట్యాంక్ పార్కులో అభివృద్ధి పనులను అల్లాపూర్ కార్పొరేటర్ సబీహా బేగం బుధవారం ప్రారంభించారు. సెంట్రల్ పార్కుగా పిలిచే ఈ పార్కులో వాకింగ్ ట్రాక్, చిన్నారులకు ఆట పరికరాలు ఏర్పాటు చేయనున్నట్లు గాయత్రీ నగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు వేముల కృష్ణారావు తెలిపారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో కార్పొరేటర్ సబీహా బేగం కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు, స్థానికులతో కలిసి సున్నం చెరువు పరిసర ప్రాంతాలను సందర్శించారు. అయ్యప్ప సొసైటీ 100 ఫీట్ల రోడ్డు నుంచి సున్నంచెరువు వరకు అప్రోచ్ రోడ్డు అభివృద్ధికి కృషి చేయాలంటూ స్థానికులు కార్పొరేటర్‌ను కోరారు. సానుకూలంగా స్పందించిన ఆమె ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుతో మాట్లాడి అప్రోచ్ రోడ్డు కోసం కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో గాయత్రీనగర్ కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు జితేంద్ర, శ్రీనివాస్ రెడ్డి, రమేష్ పాల్గొన్నారు.

నిరుద్యోగ నిర్మూలనకే 'పీఎం వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన'



రాజేశ్ చంద్ర

బాలానగర్, అక్టోబరు 15(ఆంధ్రజ్యోతి): ప్రధానమంత్రి వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన పథకం నిరుద్యోగ నిర్మూలనకు ఎంతగానో దోహదపడుతుందని కూకట్‌పల్లి ప్రాంతీయ పీఎఫ్ కమిషనర్-1 బి.రాజేశ్‌చంద్ర అన్నారు. ప్రధానమంత్రి వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజనకు సంబంధించిన ప్రయోజాలు, అర్హత విధి విధానాలపై పీఎఫ్ రీజనల్ కమిషనర్-2 వైభవ్ డోంగ్లేకర్‌తో కలిసి బుధవారం కూకట్‌పల్లి ప్రాంతీయ కార్యాలయంలో విలేకరుల సమాశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. ఆగస్టు 2027 నాటికి 3.5 కోట్ల ఉద్యోగాలు సృష్టించడం ఈ పథకం లక్ష్యమన్నారు. ఈ పథకం కోసం కేంద్ర ప్రభుత్వం రూ.99.446 కోట్ల నిధులు ఖర్చు చేయనున్నట్లు చెప్పారు. ఈ పథకాన్ని ఏ, బీ అని రెండు విభాగాలుగా విభజించారని, పార్టు ఏ కింద మొదటిసారి ఉద్యోగంలో చేరి ఈపీఎఫ్‌లో నమోదు చేసుకున్న వారికి రెండు విడుతలుగా రూ. 15 వేలు అందజేయనున్నట్లు వారు వివరించారు. పార్టు మా కింద తయారీ రంగంతో పాటు ఇతర రంగాలలో ఉద్యోగం, ఉపాధి కల్పించిన సంస్థలకు రూ.3000 పోత్సాహక నగదు అందజేయనున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు పార్టు ఏ కింద 13,540, పార్టు బీ కింద వెయ్యి మందికి పైగా తమ పేర్లు నమోదు చేసుకున్నట్లు చెప్పారు. ఈ పథకంపై మరింత అవగాహన కల్పించేందుకు పారిశ్రామిక ప్రాంతాలలో సదస్సులు నిర్వహిస్తున్నట్లు వారు వెల్లడించారు.

రాష్ట్రస్థాయి కరాటే పోటీలకు ప్రభుత్వ కళాశాల విద్యార్థి



అల్కామ

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రస్థాయి కరాటే పోటీలకు కూకట్‌పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థి అల్కామ ఎంపికయ్యాడు. ఈ మేరకు బుధవారం సరూర్‌నగర్ స్టేడియంలో జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ కనబర్చాడు. ఎంపీసీ మొదటి ఏడాది చదువుతున్న అల్కామ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల ప్రిన్సిపాల్ వెంకటయ్య సంతోషం వ్యక్తం చేశారు.

సీనియర్ సిటిజన్స్ ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలి



సీనియర్ సిటిజన్స్ సమావేశంలో మాట్లాడుతున్న వీవీరావు

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): విదేశాల్లో ఉన్న పిల్లల గురించి ఆలోచించకుండా మీ ఆరోగ్యం కోసం ఇంటి వంటను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని ఎన్నికల నిఘా నేషనల్ కన్వీనర్ వీవీరావు అన్నారు. ఈ మేరకు కేపీహెచ్‌బీ ఆరోఫేజ్ సీనియర్ సిటిజన్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో బుధవారం అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై చదువు, డబ్బు కోసం పిల్లలను విదేశాలకు పంపించి వారు ఇక్కడకు రాక.. మీరు అక్కడకు పోలేక మథనపడటం కన్నా అవకాశం ఉంటే అందరూ కలిసి ఉండే విధంగా చూసుకోవాలన్నారు. సీనియర్ సిటిజన్స్ ఇంటి వంటకు ప్రాధాన్యత ఇవ్వాలని, లేదంటే మీరంతా ఒక కిచెన్ ఏర్పాటు చేసుకొని ఇష్టమైన, ఆరోగ్యకరమైన ఆహారం తీసుకుంటే అనారోగ్యాల బారినపడకుండా ఉంటారన్నారు. 80 ఏళ్ల పైబడిన సూపర్ సీనియర్ సిటిజన్స్‌ను శాలువాలతో సత్కరించి, మెమెంటోలు ప్రదానం చేశారు. ఉద్యోగ, వ్యాపార రంగాల్లో వారు చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో కౌన్సిల్ అధ్యక్షులు శివశంకర్‌రెడ్డి, కార్యదర్శి సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమోటా 23, వంకాయ 40, బెండకాయ 35, మిర్చి 35, బజ్జి మిర్చి 40, కాకర 45, బీర 35, క్యాబేజీ 23, బీన్స్ 45, క్యారెట్ 47, గోబి పువ్వు 30, దొండకాయ 28, చిక్కుడు 75, గోరు చిక్కుడు 50, బీట్‌రూట్ 45, క్యాప్సికం 60, ఆలుగడ్డ 24, కీర 23, దోసకాయ 18, సొరకాయ 20, పొట్లకాయ 18, కంద 45, ఉల్లిపొరక 55, ఉల్లిగడ్డ 20, మామిడికాయ 15-20, అరటికాయ 10-11, చామగడ్డ 23, ముల్లంగి 6-8, చిలగడ దుంప 40, గుమ్మడికాయ 40, నిమ్మకాయలు 20-24, మునగ కాయలు 8-10, పచ్చిబఠాణి 40, బొప్పాయి 40, పుట్టగొడుగులు 45, ఎండు మిర్చి 160, అల్లం 120, వెల్లుల్లి 160, చింతపండు 160, పండు మిర్చి 80, ఉసిరి 80, కరివేపాకు 70, పర్వల్ రూ.60, పల్లికాయ 55, లోబా 40, ఆ కాకరకాయ 85. పైన పేర్కొన్న ధరలు ఈ రోజు ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

వ్యవసాయ రంగంలో మహిళల పాత్ర గొప్పది

రాజేంద్రనగర్, అక్టోబరు 15(ఆంధ్రజ్యోతి): వ్యవసాయ రంగంలో మహిళలు వెన్నెముక లాంటివారని, వీరి పాత్ర చాలా గొప్పదని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ప్లాంట్ హెల్త్ మేనేజ్‌మెంట్ (ఎన్ఐపీహెచ్ఎం) డైరెక్టర్ జనరల్ డాక్టర్ టి.సాగర్ హనుమాన్ సింగ్ అన్నారు. రాజేంద్రనగర్‌లోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అగ్రికల్చరల్ ఎక్స్‌టెన్షన్ మేనేజ్‌మెంట్ (మెనేజ్)లో బుధవారం మహిళా కిసాన్ దివస్‌ను నిర్వహించారు. సంపన్న దేశం కోసం మహిళా రైతును సాధికారపరచడం అనే ఇతి వృత్తంతో మేనేజ్‌లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్ నుంచి 80 మంది మహిళా పారిశ్రామిక వేత్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. రోజువారీ వ్యవసాయ కార్యకలాపాల నుంచి వ్యవసాయ ఉత్పత్తుల సేకరణ, మార్కెటింగ్ వరకు అన్ని దశలలో చురుకుగా మహిళా రైతులు, మహిళా పారిశ్రామిక వేత్తలు పనిచేస్తున్నారన్నారు. మహిళా పారిశ్రామిక వేత్తలు, రైతులు నమ్మకంగా ముందుకు సాగాలన్నారు. కాన్ఫడరేషన్ ఆఫ్ విమెన్ ఎంటర్‌ప్రెన్యూర్స్ తెలంగాణ చాప్టర్ అధ్యక్షురాలు, జాతీయ జాయింట్ సెక్రటరీ చేతనా జైన్ మాట్లాడుతూ, మహిళల నేతృత్వంలోని సంస్థలను బలోపేతం చేయడానికి వ్యాపార ఉత్పత్తులను ప్రదర్శించడం, సహకారాన్ని పెంపొందించడం వంటి ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. మహిళా రైతులు, పారిశ్రామిక వేత్తలు మారుతున్న సమాజానికి అనుగుణంగా మారాలన్నారు. అనంతరం మహిళా సాధికారత గురించి రాసిన పుస్తకాని ఆవిష్కరించారు.

రోడ్డు పాలవుతున్న తాగునీరు

- ట్యాంక్ ఓవర్ ఫ్లోతో ఇళ్లలోకి చేరుతున్న వైనం
- ఇబ్బందులు పడుతున్న స్థానికులు



ఇంట్లోకి చేరిన నీటిని తోడుకుంటున్న స్థానికుడు

హైదర్‌నగర్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): తాగునీటిని వృధా చెయ్యవద్దని, పొదుపుగా వినియోగించుకోవాలని ర్యాలీలు చేసి ప్రజలకు అవగాహన కల్పించే అధికారులు ప్రతి రోజూ వేల లీటర్ల నీరు రోడ్ల పాలవుతున్నా పట్టించుకోవడం లేదు. కూకట్‌పల్లి ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండలోని ఎన్టీఆర్ నగర్‌లో వాటర్ స్టోరేజ్ ట్యాంక్ నుంచి కొంతకాలంగా తాగునీరు ఓవర్ ఫ్లో అవుతుండటంతో నీటి వృధాతో పాటు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఎల్లమ్మబండ ప్రజల దాహార్తి తీర్చేందుకు ఎన్టీఆర్‌నగర్, మొగులమ్మ బస్తీ వద్ద నీటి నిల్వ కోసం ఓవర్‌హెడ్ ట్యాంక్, రిజర్వాయర్ ట్యాంకు నిర్మించారు. దాని దిగువ ప్రాంతంలో ఎన్టీఆర్‌నగర్ కాలనీకి సంబంధించి రెండు లైన్ల గృహ సముదాయాలు ఉన్నాయి. ఇటీవల అధికారుల నిర్లక్ష్యం వల్ల ట్యాంక్ నిండినా మోటార్లు ఆపడం లేదు. దీంతో ఓవర్ ఫ్లో కావడంతో ఎన్టీఆర్‌నగర్‌లోని ఇళ్లలోకి నీళ్లు చేరుతున్నాయి. జలమండలి సిబ్బంది నిర్లక్ష్యంతో నీళ్లు ఇళ్లలోకి వస్తున్నాయని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నిసార్లు అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదని మండిపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



బీఆర్ఎస్ నాయకులతో సమావేశమైన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లకు విజ్ఞప్తి చేస్తున్న కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి

మాగంటి సునీతను గెలిపించాలి

- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు
- ఇంటింటి ప్రచారంలో బీఆర్ఎస్ కార్పొరేటర్లు

కూకట్‌పల్లి, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో మాగంటి సునీతను భారి మేజార్టీతో గెలిపించుకుందామని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శేరిలింగంపల్లి బీఆర్ఎస్ నాయకులతో ఎమ్మెల్యే సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలనలో ప్రజలు అష్టకష్టాలు పడుతున్నారని, బీఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధి తప్ప గత రెండేళ్లలో చేసిందేమీ లేదని విమర్శించారు. కేసీఆర్ ఇచ్చిన పింఛన్లు తప్ప కొత్తగా ఒక్క పింఛన్ మంజూరు చేయలేదన్నారు. ఎన్నికల హామీలను చాలా వరకు అమలు చేయదని, వీటిని ప్రజల్లోకి తీసుకువెళ్లాల్సిన బాధ్యత బీఆర్ఎస్ కార్యకర్తలపైనే ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్లమెంటరీ నాయకుడు రాగిడి లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి ఎన్నికల ప్రచారం..

బాలానగర్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి ఓటర్లను కోరారు. ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎర్రగడ్డ డివిజన్‌లో ఇంటింటికి వెళ్లి కారు గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎర్రగడ్డ డివిజన్ బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

మాజీ కార్పొరేటర్ ఆధ్వర్యంలో..

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతను గెలిపించాలని ఆ



ఎర్రగడ్డలో ఎన్నికల ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ నర్సింహయాదవ్

పార్టీ మాజీ కార్పొరేటర్ బాబురావు పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం ఎర్రగడ్డ డివిజన్ రాజీవ్‌నగర్‌లో ఇంటింటి ఎన్నికల ప్రచారంలో నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్ గౌడ్, అర్జున్ గౌడ్, సప్పిడి శ్రీనివాస్, బొట్టు విష్ణు, కవిత తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పండి..

ఓల్డుబోయినపల్లి, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ అభ్యర్థి మాగంటి సునీతను గెలిపించి కాంగ్రెస్‌కు తగిన బుద్ధి చెప్పాలని ఓల్డుబోయినపల్లి కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ ఎర్రగడ్డ ఓటర్లకు సూచించారు. ఉప ఎన్నికల్లో భాగంగా ఎర్రగడ్డ డివిజన్ ఇన్‌చార్జిగా బాధ్యతలు చేపట్టిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదేశాల మేరకు ఎర్రగడ్డలో ఇంటింటికి వెళ్లి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపంచాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కర్రె జంగయ్య, షరీఫ్, జావీద్‌ఖాన్, అజీం, సల్మాన్, ఓల్డుబోయినపల్లి డివిజన్ అధ్యక్షుడు ఇర్ఫాన్, సెక్రెటరీ హరినాథ్ కార్పొరేటర్ పాల్గొన్నారు.

జేఎన్‌టీయూను సందర్శించిన స్వీడన్ బీటీహెచ్ వర్సిటీ ప్రతినిధులు

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): జేఎన్‌టీయూతో రెండు దశాబ్దాల ప్రయాణం ఫలప్రదంగా కొనసాగుతోందని స్వీడన్‌లోని బీటీహెచ్ (బ్లెకింగ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ) వైస్ చాన్స్‌లర్ హెన్రిక్ జాన్సన్ అన్నారు. ఇంటిగ్రేటెడ్ డబుల్ డిగ్రీ కోర్సుల కోసం జేఎన్‌టీయూతో ఎంఓయూ కుదుర్చుకొని 20ఏళ్లయిన నేపథ్యంలో వీసీ సహా పలువురు స్వీడన్ అధికారులు బుధవారం జేఎన్‌టీయూను సందర్శించారు. వీసీ హెన్రిక్ మాట్లాడుతూ.. భవిష్యత్తులో డిమాండ్ ఆధారిత పరిశోధనల కోసం రెండు సంస్థలు మరింత సహకారాన్ని అందిపుచ్చుకునేందుకు సిద్ధంగా ఉన్నట్లు స్పష్టం చేశారు. అలాగే, జేఎన్‌టీయూ విద్యార్థులతో సమావేశమైన స్వీడన్ వర్సిటీ డిప్యూటీ వైస్ చాన్స్‌లర్ ఎవా లోఫ్‌స్టాల్ మాట్లాడుతూ.. మూడున్నరేళ్ల పాటు జేఎన్టీయూలో చదివి ఏడాదిన్నర విద్యాభ్యాసం కోసం స్వీడన్ వచ్చిన విద్యార్థులు అద్భుతమైన పనితీరును కనబరుస్తున్నారని చెప్పారు. ఐడీడీఎంపీ కోర్సులోని పాఠ్యాంశాలు, స్వీడిష్ భాషా అవసరాలు, నివాస, పని అనుమతులు, ఉపాధి అవకాశాలు, పరిశ్రమల సహకారం, ఆవిష్కరణలకు సంబంధించిన విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు స్వీడన్ ప్రతినిధులు జవాబిచ్చారు.

- జేఎన్‌టీయూ వీసీ కిషన్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. జేఎన్‌టీ



గవర్నర్ జిష్ణుదేవ్‌తో జేఎన్‌టీయూ, స్వీడన్ యూనివర్సిటీల ప్రతినిధులు

యూతో బీటీహెచ్ 20ఏళ్ల విద్యా సహకారాన్ని పూర్తి చేసుకోవడం చిరస్మరణీయ సందర్భమన్నారు. ఈ భాగస్వామ్యాన్ని భవిష్యత్తులో మరింత ముందుకు తీసుకెళ్లాలని ఆశాభావం వ్యక్తం చేశారు. బీటీహెచ్ ప్రతినిధుల బృందంతో జరిగిన సమావేశంలో జేఎన్‌టీయూ రెక్టార్ విజయకుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ వెంకటేశ్వర రావు, ప్రిన్సిపాల్ నరసింహారెడ్డి, అకడమిక్ అండ్ ప్లానింగ్ డైరెక్టర్ కామాక్షి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం స్వీడన్ ప్రతినిధుల బృందంతో పాటు జేఎన్‌టీయూ ఉన్నతాధికారులు రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను మర్యాదపూర్వకంగా కలిశారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న పశు వైద్యాధికారి డా. ప్రవీణ్‌కుమార్



పాడి రైతులకు గాలికుంటు వ్యాధిపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

గాలికుంటు వ్యాధిపై పాడి రైతులకు అవగాహన

ఓల్డుబోయినపల్లి, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): పాడి రైతులు తమ పశువులకు గాలి కుంటు వ్యాధి సోకకుండా టీకాలు వేయించాలని హైదరాబాద్ జిల్లా పశు వైద్యాధికారి డా. ప్రవీణ్‌కుమార్ సూచించారు. అక్టోబరు 15 నుంచి నవంబరు 14 వరకు నిర్వహించే జాతీయ గాలికుంటు వ్యాధి నివారణ టీకా మాసోత్సవంలో భాగంగా బోయినపల్లి పశువైద్యశాలలో కార్యక్రమాన్ని ప్రారంభించి వ్యాధిపై పాడి రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పశువులకు ఈ వ్యాధి పికార్నో వైరస్ వలన సంభవిస్తుందని, ఈ వ్యాధి సోకడం వలన మరణాల శాతం తక్కువే అయినప్పటికీ పశువుల్లో ఉత్పాదక, పునరుత్పత్తి శక్తి తగ్గుతుందన్నారు. ఈ వాధి మార్చి, ఏప్రిల్, ఆగస్టు, సెప్టెంబర్ మాసాల్లో ఎక్కువగా సోకే అవకాశం ఉన్నదని, ఈ వ్యాధి సంభవిస్తే పాడి రైతులు ఆర్థికంగా నష్టపోవాల్సి వస్తుందన్నారు. వ్యాధి సోకిన గేదెలు, ఆవులకు గిట్టల మధ్యలో పుండ్లు, బొబ్బలు ఏర్పడి 24 గంటల్లో చితికిపోయి పుండ్లుగా మారుతాయని, వ్యాధి సోకిన పశువుల నోటి నుంచి చొంగ కారితే గాలికుంటు వ్యాధి లక్షణంగా గుర్తించాలని ఆయన అన్నారు. ఈ వ్యాధి సోకకుండా ఉండేందుకు పశువుల పాకలను శుభ్రంగా ఉంచి 4 నెలలు దాటిన దూడలు, పెద్ద పశువులకు 6 నెలలకోసారి టీకా వేయించాలని సూచించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ డా. సంజీవరావు, డా. విద్యానంద్‌గౌడ్, పశు వైద్యాధికారిణి సంధ్యారాణి, రాంచంద్రం తదితరులు పాల్గొన్నారు.

రేపు ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపు

ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ సహకారంతో

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీ సర్దార్‌పటేల్‌నగర్‌లో ఈ నెల 17న ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు మందలపు సాయిబాబు చౌదరి ఓ ప్రకటనలో తెలిపారు. ఆరోగ్య పరిరక్షణలో భాగంగా బసవతారకం ఉచిత క్యాన్సర్ శిబిరం ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని కేపీహెచ్‌బీ పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆసక్తి గల వారు ముందుగా 9346678842లో పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు.

నిబంధనలకు విరుద్ధంగా క్రాకర్స్ విక్రయిస్తే చర్యలు



తోట జగన్మోహన్

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): దీపావళి పర్వదినం అందరి కటుంబాల్లో ఆనందం నింపాలని కూకట్‌పల్లి ఎస్ఎఫ్ఓ (స్టేషన్ ఫైర్ ఆఫీసర్) తోట జగన్మోహన్ ఆకాంక్షించారు. నిబంధనలకు విరుద్ధంగా ఎక్కడ పడితే అక్కడ క్రాకర్స్ అమ్మకాలు చేపడితే చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ మేరకు ఆంధ్రజ్యోతికి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన పలు విషయాలను వెల్లడించారు.

ప్రశ్న: టపాసుల దుకాణాల నిర్వాహకులకు మీరిచ్చే సూచనలు?

ఎస్ఎఫ్ఓ: ప్రతి ఏటా మాదిరిగానే ఈసారి కూడా టపాసుల దుకాణాల ఏర్పాటుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం. పోలీస్, జీహెచ్ఎంసీ, దుకాణం పెట్టుకొనే స్థల యమాని నుంచి ఎన్‌ఓసీ తీసుకుంటే పరిశీలించి అనుమతులు ఇస్తాం. గల్లీ రోడ్లు, ఇండ్ల మధ్య కాకుండా ఓపెన్ గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేసుకోవాలి.

ప్రశ్న: దుకాణదారులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఏంటి?

ఎస్ఎఫ్ఓ: జీఐ షీట్స్‌తో మాత్రమే ఏర్పాటు చేసుకోవాలి. ప్రతీ దుకాణానికి మూడు మీటర్ల దూరం పాటించాలి. డ్రమ్ముల్లో నీటిని నింపుకొని ఉంచడం, రెండు బకెట్లు, ఇసుకతో పాటు ఫైర్‌సేఫ్టీ పరికరాలు అందుబాటులో ఉంచాలి. నో స్మోకింగ్ బోర్డులు పెట్టాలి. 18 సంవత్సరాల పిల్లలను దుకాణాల్లో పనికి పెట్టుకోకూడదు. దుకాణం ముందు టపాసులు పేల్చకుండా, సిగరెట్ వెలిగించకుండా చూసుకోవాలి.

ప్రశ్న: క్రాకర్స్ కాల్చే ప్రజలకు మీరిచ్చే సూచనలు?

ఎస్ఎఫ్ఓ: బ్రాండెడ్ క్రాకర్స్‌ను మాత్రమే కొనుగోలు చేయాలి. గృహాలు, ఫ్లాట్స్ లేదా కారిడార్స్‌లో కాల్చకూడదు. సమీపంలోని ఖాళీ ప్రదేశంలోకి వెళ్లి కాల్చాలి. సెల్లార్లు లేదా ఇంటిపైన కాల్చేటప్పుడు ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. పిల్లలు టపాసులు కాల్చేటప్పుడు పెద్దలు దగ్గర ఉండి చూసుకోవాలి. చెప్పులు వేసుకోవడం, కాటన్ దుస్తులు ధరించడం, కళ్లకు అద్దాలు పెట్టుకోవడం మర్చిపోవద్దు.

ప్రశ్న: అనుకోని ప్రమాదం జరిగితే ఎవరిని సంప్రదించాలి?

ఎస్ఎఫ్ఓ: ఏదైనా ప్రమాదం జరిగితే వెంటనే 101కు కాల్ చేయవచ్చు. అలాగే 24/7 ఎప్పుడైనా సరే కూకట్‌పల్లి ఫైర్ స్టేషన్ నంబర్ 8712699394కు లేదా నా నంబర్ 8712699395లో కూడా సంప్రదించవచ్చు.

ప్రతి ఒక్కరూ శారీరక దృఢత్వం పెంచుకోవాలి



విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఇన్‌స్పెక్టర్ సుబ్బారావు

హైదర్‌నగర్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరూ శారీరక దృఢత్వాన్ని పెంచుకోవాలని ఇన్‌స్పెక్టర్ సుబ్బారావు సూచించారు. కూకట్‌పల్లిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో యువ భారత్ సభ్యుడు కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడల ముగింపు కార్యక్రమానికి ఇన్‌స్పెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా క్రీడల్లో ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. యువత క్రీడలతో శారీరక దృఢత్వాన్ని పెంచుకోవాలన్నారు. క్రీడలను ప్రోత్సహిస్తున్న యువ భారత్ సభ్యులను ఆయన అభినందించారు. క్రీడలు స్నేహాన్ని పెంచడమే కాకుండా మానసిక ఉల్లాసానికి దోహదం చేస్తాయన్నారు. కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది, యువజన సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

హోంగార్డుల సమస్యలు పరిష్కరించాలి



సజ్జనార్‌ను కలిసి వినతిపత్రం అందజేస్తున్న రాష్ట్ర హోంగార్డుల అసోసియేషన్ ప్రతినిధులు

హైదర్‌నగర్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన వీసీ సజ్జనార్‌ను బుధవారం రాష్ట్ర హోంగార్డులు అసోసియేషన్ ప్రతినిధులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని హోంగార్డుల సర్వీసులను క్రమబద్ధీకరించే విషయంలో ముఖ్యమంత్రి, ఉన్నతాధికారులు చొరవ చూపేలా చూడాలని ఆయన్ను కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేషన్ ఉపాధ్యక్షుడు హనుమంత్‌రెడ్డి, పీఆర్వో రాజేందర్‌ప్రసాద్, ట్రెజరీ గోపాల్‌నాయక్, సీనియర్ నాయకులు రాజేందర్‌రెడ్డి, హైదరాబాద్ సిటీ హోంగార్డు అధ్యక్షుడు ఏడుకొండలు, సీనియర్ నాయకులు బొక్క గోపాల్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉరేసుకుని యువకుడి ఆత్మహత్య

బాలానగర్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): బాలానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని పూల్‌బాగ్ కాలనీలో ఓ విద్యార్థి ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. బాలానగర్ సీఐ నర్సింహరాజు తెలిపిన వివరాల ప్రకారం.. బాలానగర్ పోలీస్‌స్టేషన్ పూల్‌బాగ్ కాలనీలోని ఓ ఇంటి పెంట్ హౌస్‌లో వంగరి శ్రీనివాస్ తన భార్య, కుమారుడు వంగరి ఆశీష్ (22)తో కలిసి నివసిస్తున్నాడు. ఆశీష్ డిగ్రీ పూర్తి చేసి మేనేజ్‌మెంట్ కోర్సు చేస్తున్నాడు. ఆన్‌లైన్ గేమ్స్‌కు బానిసైన అతడు అప్పులు పాలై వాటిని తీర్చేందుకు స్నేహితుల వద్ద అప్పు చేశాడు. అప్పులు పెరగడంతో ఆన్‌లైన్ గేమింగ్ ఆడడం మానేసి అప్పులన్నీ తీర్చేయాలని తండ్రి శ్రీనివాస్ ఆశీష్‌ను మందలించాడు. బుధవారం ఆశీష్ తండ్రి శ్రీనివాస్ తన భార్యతో కలిసి నాగోల్‌లో బంధువుల ఇంట్లో ఫంక్షన్‌కు హాజరయ్యేందుకు వెళ్లాడు. అర్ధరాత్రి ఇంటికి తిరిగి వస్తుండగా కుమారుడి స్నేహితుడు మణికంఠ ఫోన్ చేసి ఎన్ని సార్లు ఫోన్ చేసినా ఆశీష్ లిఫ్ట్ చేయడం లేదని చెప్పాడు. ఇంటికి చేరుకున్న తల్లి దండ్రులు తలుపులు బద్దలు కొట్టి చూడగా ఆశీష్ ఫ్యానుకు ఉరేసుకుని వేలాడుతూ కనిపించాడు. వెంటనే ఆసుపత్రికి తరలించగా అప్పటికే అతడు చనిపోయినట్లు వైద్యులు ధృవీకరించారు. తండ్రి శ్రీనివాస్ ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు యువకుడి మృతదేహాన్ని గాంధీ మార్చురీకి తరలించి కేసును దర్యాప్తు చేస్తున్నారు.

'ధార్మిక పరిషత్ బోర్డును ఏర్పాటు చేయాలి'

పంజాగుట్ట, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని హిందూ ఆలయాల్లో విధులు నిర్వహిస్తున్న అర్చకులకు, ఉద్యోగులకు భద్రత కల్పించాలని తెలంగాణ అర్చక, ఉద్యోగ జేఏసీ అధ్యక్షుడు గంగు ఉపేందర్‌శర్మ సీఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ధార్మిక పరిషత్ బోర్డును వెంటనే ఏర్పాటు చేయాలని కోరారు. బుధవారం వెంగళరావునగర్ ప్రధాన రహదారిలోని శ్రీ రామాంజనేయ స్వామి దేవస్థానం ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో తెలంగాణ అర్చక సమాఖ్య గౌరవ అధ్యక్షుడు బి.రామశర్మ, అర్చకులతో కలిసి ఆయన మాట్లాడారు. దేవాదాయ శాఖలో వేలాదిమంది అర్చకులు, ఉద్యోగులు పనిచేస్తున్నారని ఈ క్రమంలో కొంతమంది ఈర్షాద్వేషాలతో హిందూ సమాజాన్ని కలుషితం చేయాలని, ఆలయల పరిపాలనలో జోక్యం చేసుకోవాలనే ఉద్దేశంతో కార్యనిర్వహణాధికారి, ఉద్యోగులు, అర్చకులపై లేనిపోని అబాండాలు వేస్తున్నారని ఆరోపించారు. కొంతమంది వ్యక్తులు పోలీసు కేసులు పెట్టి వాటి ద్వారా లబ్ధిపొందాలని చూస్తున్నారని ఆరోపించారు. వెంగళరావునగర్ శ్రీ రామాంజనేయస్వామి దేవస్థానంలో పనిచేస్తున్న అర్చకుడిపై ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కింద కేసు పెట్టడం అన్యాయం అని అన్నారు. సమావేశంలో అర్చకులు వెంకటరత్నం, అంబా ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

క్రాకర్స్ దుకాణాల నిర్వాహకులు నిబంధనలు పాటించాలి

మియాపూర్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): దీపావళి సందర్భంగా మియాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన క్రాకర్స్ దుకాణాల యజమానులు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని మియాపూర్ ఇన్‌స్పెక్టర్ శివప్రసాద్ అన్నారు. అనుమతులు తీసుకోని, నిబంధనలు పాటించని దుకాణాలను వెంటనే తొలగిస్తామని హెచ్చరించారు. ప్రజలకు అంతరాయం కలిగించే దుకాణాలను ఎటువంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండానే తొలగిస్తామన్నారు. ఈ మేరకు దాకాణాల నిర్వాహకులకు ఆయన పలు సూచనలు చేశారు.

- ఫుట్‌పాత్‌లపైకి రాకుండా దుకాణాలు పెట్టుకోవాలి
- ఫుట్‌పాత్‌పై క్రాకర్స్ పెట్టకూడదు
- దుకాణం వద్ద ట్రాఫిక్ అంతరాయం తలెత్తకుండా ఏర్పాట్లు చేసుకోవాలి
- పాదచారులకు, వాహనదారులకు ఇబ్బందులు కలుగకుండా చూసుకోవాలి
- ఫైర్ శాఖ నిబంధనల ప్రకారం రక్షణ ఏర్పాట్లు చేసుకోవాలి
- క్రాకర్స్ దుకాణం వద్ద ఇసుక, నీరు, నిప్పును ఆర్పే యంత్రాలు పెట్టుకోవాలి



కార్యక్రమంలో పాల్గొన్న ఆచార్య ఎస్.సుధాకర్, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు

ఘనంగా జాతీయ విద్యార్థి దినోత్సవం

గచ్చిబౌలి, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): మాదాపూర్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ విద్యార్థి దినోత్సవాన్ని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ రామస్వామియాదవ్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హెచ్‌సీయూ మానవ వనరుల విభాగాధిపతి ఆచార్య ఎస్.సుధాకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారతరత్న అబ్దుల్ కలాం జన్మదినాన్ని జాతీయ విద్యార్థి దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. అందుకు కారణం విద్య పట్ల ఆయనకు ఉన్న లోతైన నిబద్ధత, విద్యార్థులతో ఆయనకు ఉన్న అనుబంధం అన్నారు. అబ్దుల్ కలాం దేశానికి చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో హెచ్‌ఎం బసవలింగం, అధ్యాపకులు మధుసూదన్‌రెడ్డి, నరోత్తమరెడ్డి, చంద్రశేఖర్, మంగ, రోజమ్మ, విద్యార్థులు, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కోటేశ్వరరావు, శివరామకృష్ణ, విష్ణుప్రసాద్, జనార్దన్, పాలం శ్రీను తదితరులు పాల్గొన్నారు.



గవర్నర్ జిష్ణుదేవ్‌తో జేఎన్‌టీయూ, స్వీడన్ యూనివర్సిటీల ప్రతినిధులు

జేఎన్‌టీయూను సందర్శించిన స్వీడన్ బీటీహెచ్ వర్సిటీ ప్రతినిధులు

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): జేఎన్‌టీయూతో రెండు దశాబ్దాల ప్రయాణం ఫలప్రదంగా కొనసాగుతోందని స్వీడన్‌లోని బీటీహెచ్ (బ్లెకింగ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ) వైస్ చాన్స్‌లర్ హెన్రిక్ జాన్సన్ అన్నారు. ఇంటిగ్రేటెడ్ డబుల్ డిగ్రీ కోర్సుల కోసం జేఎన్‌టీయూతో ఎంఓయూ కుదుర్చుకొని 20ఏళ్లయిన నేపథ్యంలో వీసీ సహా పలువురు స్వీడన్ అధికారులు బుధవారం జేఎన్‌టీయూను సందర్శించారు. వీసీ హెన్రిక్ మాట్లాడుతూ.. భవిష్యత్తులో డిమాండ్ ఆధారిత పరిశోధనల కోసం రెండు సంస్థలు మరింత సహకారాన్ని అందిపుచ్చుకునేందుకు సిద్ధంగా ఉన్నట్లు స్పష్టం చేశారు. అలాగే, జేఎన్‌టీయూ విద్యార్థులతో సమావేశమైన స్వీడన్ వర్సిటీ డిప్యూటీ వైస్ చాన్స్‌లర్ ఎవా లోవ్‌స్టాల్ మాట్లాడుతూ.. మూడున్నరేళ్ల పాటు జేఎన్టీయూలో చదివి ఏడాదిన్నర విద్యాభ్యాసం కోసం స్వీడన్ వచ్చిన విద్యార్థులు అద్భుతమైన పనితీరును కనబరుస్తున్నారని చెప్పారు. ఐడీడీఎంపీ కోర్సులోని పాఠ్యాంశాలు, స్వీడిష్ భాషా అవసరాలు, నివాస, పని అనుమతులు, ఉపాధి అవకాశాలు, పరిశ్రమల సహకారం, ఆవిష్కరణలకు సంబంధించిన విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు స్వీడన్ ప్రతినిధులు జవాబిచ్చారు.

జేఎన్‌టీయూ వీసీ కిషన్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. జేఎన్‌టీయూతో బీటీహెచ్ 20ఏళ్ల విద్యా సహకారాన్ని పూర్తి చేసుకోవడం చిరస్మరణీయ సందర్భమన్నారు. ఈ భాగస్వామ్యాన్ని భవిష్యత్తులో మరింత ముందుకు తీసుకెళ్లాలని ఆశాభావం వ్యక్తం చేశారు. బీటీహెచ్ ప్రతినిధుల బృందంతో జరిగిన సమావేశంలో జేఎన్‌టీయూ రెక్టార్ విజయకుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ వెంకటేశ్వర రావు, ప్రిన్సిపాల్ నరసింహారెడ్డి, అకడమిక్ అండ్ ప్లానింగ్ డైరెక్టర్ కామాక్షి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం స్వీడన్ ప్రతినిధుల బృందంతో పాటు జేఎన్‌టీయూ ఉన్నతాధికారులు రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను మర్యాదపూర్వకంగా కలిశారు.



సజ్జనార్‌ను కలిసి వినతిపత్రం అందజేస్తున్న రాష్ట్ర హోంగార్డుల అసోసియేషన్ ప్రతినిధులు

హోంగార్డుల సమస్యలు పరిష్కరించాలి

హైదర్‌నగర్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన వీసీ సజ్జనార్‌ను బుధవారం రాష్ట్ర హోంగార్డులు అసోసియేషన్ ప్రతినిధులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని హోంగార్డుల సర్వీసులను క్రమబద్ధీకరించే విషయంలో ముఖ్యమంత్రి, ఉన్నతాధికారులు చొరవ చూపేలా చూడాలని ఆయన్ను కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేషన్ ఉపాధ్యక్షుడు హనుమంత్‌రెడ్డి, పీఆర్వో రాజేందర్‌ప్రసాద్, ట్రెజరీ గోపాల్‌నాయక్, సీనియర్ నాయకులు రాజేందర్‌రెడ్డి, హైదరాబాద్ సిటీ హోంగార్డు అధ్యక్షుడు ఏడుకొండలు, సీనియర్ నాయకులు బొక్క గోపాల్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

'ధార్మిక పరిషత్ బోర్డును ఏర్పాటు చేయాలి'

పంజాగుట్ట, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని హిందూ ఆలయాల్లో విధులు నిర్వహిస్తున్న అర్చకులకు, ఉద్యోగులకు భద్రత కల్పించాలని తెలంగాణ అర్చక, ఉద్యోగ జేఏసీ అధ్యక్షుడు గంగు ఉపేందర్‌శర్మ సీఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ధార్మిక పరిషత్ బోర్డును వెంటనే ఏర్పాటు చేయాలని కోరారు. బుధవారం వెంగళరావునగర్ ప్రధాన రహదారిలోని శ్రీ రామాంజనేయ స్వామి దేవస్థానం ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో తెలంగాణ అర్చక సమాఖ్య గౌరవ అధ్యక్షుడు బి.రామశర్మ, అర్చకులతో కలిసి ఆయన మాట్లాడారు. దేవాదాయ శాఖలో వేలాదిమంది అర్చకులు, ఉద్యోగులు పనిచేస్తున్నారని ఈ క్రమంలో కొంతమంది ఈర్ష్యాద్వేషాలతో హిందూ సమాజాన్ని కలుషితం చేయాలని, ఆలయాల పరిపాలనలో జోక్యం చేసుకోవాలనే ఉద్దేశంతో కార్యనిర్వహణాధికారి, ఉద్యోగులు, అర్చకులపై లేనిపోని అబాండాలు వేస్తున్నారని ఆరోపించారు. కొంతమంది వ్యక్తులు పోలీసు కేసులు పెట్టి వాటి ద్వారా లబ్ధిపొందాలని చూస్తున్నారని ఆరోపించారు. వెంగళరావునగర్ శ్రీ రామాంజనేయస్వామి దేవస్థానంలో పనిచేస్తున్న అర్చకుడిపై ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కింద కేసు పెట్టడం అన్యాయం అని అన్నారు.



ఇరుకుగా ఉన్న చందానగర్-అపర్ణహిల్స్ రోడ్డు

రోడ్డును విస్తరించాలి



అపర్ణ హిల్స్ నుంచి చందానగర్ జాతీయ రహదారి వరకు గల రహదారి 40 అడుగులు మాత్రమే ఉండడంతో వాహనాల రద్దీ ఎక్కువగా ఉంటుంది. దీంతో చాలా ఇబ్బందులు పడుతున్నాం. దీనికి తోడు రోడ్డు గుంతలమయంగా మారింది. అధికారులు స్పందించి రోడ్డు విస్తరణ చేపట్టి సమస్యను పరిష్కరించాలి. - శ్యామ్‌సుందర్ రావు, అపర్ణ హిల్స్ పార్క్

త్వరలో పనులు ప్రారంభిస్తాం



చందానగర్ జాతీయ రహదారి నుంచి అపర్ణ వరకు గల రోడ్డు ఇరుకుగా ఉండటంతో పాటు గుంతలతో అధ్వానంగా మారిన విషయం నా దృష్టికి వచ్చింది. ఈ విషయాన్ని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ దృష్టికి తీసుకువెళ్లి పనుల కోసం నిధులు మంజూరు చేయించా. టెండర్ ప్రక్రియ కూడా పూర్తయింది. ఎన్నికల కోడ్ వచ్చినందున నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయలేదు. రెండు, మూడు రోజుల్లో నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తాం.

- మంజులారఘునాథ్‌రెడ్డి, చందానగర్ కార్పొరేటర్

ఇరుకు రోడ్డుతో ఇక్కట్లు

- చందానగర్-అపర్ణహిల్స్ రోడ్డులో విపరీతమై ట్రాఫిక్ రద్దీ
- ఇబ్బందులు పడుతున్న వాహనదారులు
- రోడ్డును విస్తరించాలని కోరుతున్న పలు కాలనీల ప్రజలు
- త్వరలో పనులు ప్రారంభిస్తామంటున్న కార్పొరేటర్

చందానగర్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పిస్తామని చెబుతున్న అధికారుల మాటలు నీటి మూటలుగా మిగులుతున్నాయనే భావన చందానగర్-కేఎస్‌ఆర్ రోడ్డు చూస్తే తెలుస్తుంది. ఇరుకు రోడ్డుతో ప్రజలు ఇక్కట్లు పడుతున్నా పట్టించుకోని అధికారుల తీరును పలు కాలనీల వాసులు ప్రశ్నిస్తున్నారు. చందానగర్ జాతీయ రహదారి (65) ఫుట్ ఓవర్ బ్రిడ్జి నుంచి కేఎస్‌ఆర్ ఎన్‌క్లేవ్ మీదుగా అపర్ణ హిల్స్ పార్క్ అపార్ట్‌మెంట్ల వరకు గల రోడ్డు ఇరుకుగా ఉంది. ఈ రోడ్డు పొడవునా ఉండే పలు కాలనీల్లో సంపన్నులు నివాసం ఉంటున్నారు. వారు ఎక్కువగా కార్లతోనే బయటికి వెళ్తుంటారు. ఇరుకైన రోడ్డుతో నిత్యం రద్దీగా ఉంటుంది. గ్రీన్‌హిల్స్ అపార్ట్‌మెంట్స్ పీజేఆర్ ఎన్‌క్లేవ్, కేఎస్‌ఆర్ కాలనీ, అపర్ణ హిల్స్ పార్క్, గ్రాడియన్స్ సత్య ఎన్‌క్లేవ్ తదితర కాలనీలు ఉన్నాయి. అయితే వీరు ఎక్కువగా ఉద్యోగ, వ్యాపార, విద్య విషయాలపై నిత్యం రాకపోకలు సాగిస్తున్నారు. అపర్ణ హిల్స్ పార్క్ నుంచి చందానగర్ జాతీయ రహదారి వరకు కిలోమీటర్ దూరం వరకు ఉండే ఇరుకు రహదారికి తోడు కొన్నిచోట్ల గుంతలు ఉన్నాయి. మరికొన్ని చోట్ల ఎగుడు దిగుడుగా ఉండడంతో కిలోమీటర్ దూరానికి గంట సమయం పడుతుంది. కార్యాలయాలు, వ్యాపార సముదాయాల నుంచి ఇంటికి రావాలంటేనే చిరాకు వేస్తుందని పలువురు అంటున్నారు. ఈ మార్గంలో అయ్యప్ప దేవాలయంతో పాటు పీజేఆర్ ఎన్‌క్లేవ్ నుంచి ధర్మపురి దేవాలయాల సముదాయలకు వెళ్లేందుకు నిత్యం వందల సంఖ్యలో భక్తులు రాకపోకలు సాగిస్తున్నారు. రోడ్డు విస్తరణ చేయాలని ప్రజావాణి కార్యక్రమంలో పలు కాలనీలకు చెందిన వారు ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోవడం లేదని అంటున్నారు. ఇప్పటికైనా స్పందించి రోడ్డును విస్తరించాలని పలు కాలనీలకు చెందిన ప్రజలు కోరుతున్నారు.



కేక్ కట్ చేస్తున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్



కొండాపూర్ జిల్లా ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ నాయకుడు బలరాంయాదవ్

ఘనంగా ఎమ్మెల్యే గాంధీ జన్మదిన వేడుకలు

హైదర్‌నగర్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ జన్మదిన వేడుకలు ఆల్విన్‌కాలనీ డివిజన్‌లో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ తన కార్యాలయంలో పార్టీ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి ఎమ్మెల్యే గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో శివరాజ్‌గౌడ్, రాందాస్‌గౌడ్, వెంకటేష్‌గౌడ్, షౌకత్‌అలీ మున్నా, కుమారచారి, పోశెట్టిగౌడ్, లింగం, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



పారిశుధ్య కార్మికులకు చీరలు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్

శ్రీరాంనగర్ ఏ-బ్లాక్‌లో..

ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ జన్మదిన వేడుకలను కొండాపూర్ శ్రీరాం నగర్ ఏ-బ్లాక్‌లో ఘనంగా నిర్వహించారు. నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొని కేక్‌కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం కొండాపూర్ జిల్లా ఆస్పత్రిలో బలరాంయాదవ్ ఆధ్వర్యంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో శ్రీరాంనగర్ సంక్షేమ సంఘం నాయకులు, పార్టీ సీనియర్ నాయకుడు చాంద్‌పాషా తదితరులు పాల్గొన్నారు.



మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు చాంద్‌పాషా, శ్రీనివాస్‌చౌదరి

శ్రీనివాస్‌చౌదరి ఆధ్వర్యంలో..

ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు కొండాపూర్ డివిజన్‌లో ఘనంగా నిర్వహించారు. నాయకులు శ్రీనివాస్‌చౌదరి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చాంద్‌పాషా ముఖ్య అతిథిగా హాజరై కేక్‌కట్ చేశారు. అనంతరం మహిళలకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రజనీకాంత్, శ్రీనివాస్, ఖాదర్‌ఖాన్, శ్రీధర్, శారద, మధు, గౌతమ్‌యాదవ్, సుశీల, సాయికుమార్‌చారి, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మార్తాండ్‌నగర్‌లో..

గచ్చిబౌలి, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని మార్తాండ్‌నగర్‌లో నాయకులు రవీందర్‌ముదిరాజ్, శ్రీనివాస్‌చౌదరి ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పారిశుధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ చేశారు. అదేవిధంగా కొండాపూర్ జిల్లా ఆస్పత్రిలో రోగులకు పలువురు నాయకులు పండ్లు పంపిణీ చేశారు.



జయంతి వేడుకల్లో పాల్గొన్న ఇంజనీరింగ్ స్టాఫ్ కళాశాల సిబ్బంది

అబ్దుల్ కలాంకు ఘన నివాళి

రాయదుర్గం, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): భారత మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం 94వ జయంతి ఉత్సవాలను గచ్చిబౌలిలోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియాలో బుధవారం నిర్వహించారు. ఎస్కీ డైరెక్టర్ డాక్టర్ జి.రామేశ్వరరావు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కలాం తన జీవిత కాలంలో లక్ష మంది విద్యార్థులతో మాట్లాడారని వివరించారు. నేటి యువత ఆయనను ఆదర్శంగా తీసుకుని ఉన్నత లక్ష్యాన్ని పెట్టుకుని ముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.



డాక్టర్ సురేష్‌బాబుకు అవార్డు అందజేస్తున్న మంగోలియా అధ్యక్షుడు ఖురేల్సుఖ్ ఉఖానా

డాక్టర్ సురేష్‌బాబుకు అభినందనలు

మియాపూర్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): ఇండియా, మంగోలియా మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం, ప్రజల మధ్య సంబంధాలను బలోపేతం చేయడంలో భారత రాయబారిగా డాక్టర్ సురేష్ చేసిన అత్యుత్తమ కృషిని గుర్తించిన మంగోలియా ప్రభుత్వం ఆయనకు 'ది ఆర్డర్ ఆఫ్ పోలర్ స్టార్' అవార్డును ప్రదానం చేసింది. భారత్, మంగోలియా దౌత్య సంబంధాల 70వ వార్షికోత్సవ కార్యక్రమంలో భాగంగా ఢిల్లీలో తాజ్‌మహల్ హోటల్‌లో జరిగిన కార్యక్రమంలో మంగోలియా అధ్యక్షుడు ఖురేల్సుఖ్ ఉఖానా ఆ దేశ ప్రతిష్టాత్మక అవార్డుతో డాక్టర్ సురేష్‌బాబును సత్కరించారు. సీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నడుస్తున్న నీలం రాజశేఖర్ రెడ్డి రీసెర్చ్ సెంటర్‌కు సురేష్‌బాబు డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నారు. ఈ సందర్భంగా సీఆర్ ఫౌండేషన్ గౌరవాధ్యక్షుడు డాక్టర్ కె.నారాయణ, ప్రధాన కార్యదర్శి పల్లా వెంకట్ రెడ్డి సురేష్‌బాబుకు అభినందనలు తెలిపారు.

భళా.. ట్రాఫిక్ పోలీస్

- సమస్యల పరిష్కారంలో మియాపూర్ ట్రాఫిక్ సీఐ ప్రత్యేక చొరవ
- రోడ్లపై గుంతలు పూడ్చి నీరు నిల్వకుండా చర్యలు
- వాహనదారుల నుంచి ప్రశంసలు అందుకుంటున్న సిబ్బంది

మియాపూర్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): ట్రాఫిక్ పోలీసులంటే ట్రాఫిక్ సమస్యను వదిలేసి కేవలం డ్రంక్ అండ్ డ్రైవ్ లేదంటే చలానాలకే పరిమితం అనే విమర్శలు వినపడుతుంటాయి. కానీ ఇందుకు విరుద్ధంగా మియాపూర్ ట్రాఫిక్ సీఐ ప్రశాంత్ వారి బృందం పనితీరుతో ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తుంది. మియాపూర్ ప్రాంతంలో మాల్స్, హైరైజ్ బిల్డింగ్స్, జాతీయ రహదారికి ఇరువైపులా షాపింగ్ కాంప్లెక్స్‌లు, జాతీయ అంతర్జాతీయ వ్యాపార వాణిజ్య సముదాయాలు విపరీతంగా పెరిగాయి. దీంతో ఈ ప్రాంతంతో వాహనాల సంఖ్య భారీగా పెరిగింది. పెరిగిన ట్రాఫిక్ రద్దీని దృష్టిలో ఉంచుకున్న మియాపూర్ పోలీసులు రోడ్లను విస్తరించడం, రోడ్లపై గుంతలు పూడ్చడం, రోడ్డు ఆక్రమణలు తొలగింపు వంటి చర్యలు తీసుకున్నారు. వర్షం వచ్చినప్పుడు రోడ్లన్నీ జలమయంగా మారి భారీగా ట్రాఫిక్ జాం అవుతున్న ప్రాంతాలను గుర్తించిన ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ప్రశాంత్ తన బృందంతో కలిసి రోడ్లపై నీరు నిలవకుండా చర్యలు తీసుకున్నారు. బొల్లారం రోడ్డులో మియాపూర్‌లోని పలు ప్రాంతాల్లో రోడ్డు గుంతలను స్వయంగా పూడ్చారు అలాగే నీరు నిలుస్తున్న ప్రాంతాల్లో వరద నీరు కాల్వలోకి వెళ్లేలా చర్యలు తీసుకున్నారు. ఆల్విన్ బొల్లారం చౌరస్తాలలో ఇరుకుగా ఉన్న ఫ్రీ లెఫ్ట్‌లను విస్తరించి వాహనాలు సాఫీగా ముందుకు కదిలేలా చర్యలు తీసుకున్నారు. వాహనదారులకు ఇబ్బందిగా మారిన అనేక యూ టర్న్‌లను మూయించారు. అనేక చోట్ల రోడ్లకు అడ్డుగా ఉన్న మట్టి కుప్పలను తొలగించారు. ఫుట్‌పాత్ ఆక్రమణలను తొలగించారు. ఇక్కడ ట్రాఫిక్ ఇబ్బందులపై జీహెచ్‌ఎంసీకి పలు శాఖల ఉన్నతాధికారులకు 32కు పైగా లేఖలు రాసినా స్పందిచలేదు. దీంతో తన పరిధిలో ఉన్న చర్యలను తుచ తప్పకుండా చేసి స్ఫూర్తిదాయకంగా నిలిచారని పలువురు ప్రశంసిస్తున్నారు.



రోడ్డు ఆక్రమణలు తొలగిస్తున్న మియాపూర్ ట్రాఫిక్ పోలీసులు

గుర్తుతెలియని వ్యక్తి మృతి



మృతిచెందిన వ్యక్తి

రాయదుర్గం, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్ పరిధిలో గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన బుధవారం ఉదయం వెలుగు చూసింది. ఎస్సై సాయినాథ్ తెలిపిన వివరాల ప్రకారం.. గచ్చిబౌలిలోని జయభేరి ఎన్‌క్లేవ్ ప్రాంతంలో గుర్తుతెలియని వ్యక్తి మృతిచెంది పడివున్నాడని బుధవారం ఉదయం 8 గంటల సమయంలో డయల్ 100కు స్థానికులు ఫోన్ చేసి సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతుడి ఆచూకీ కోసం ప్రయత్నం చేయగా ఎలాంటి ఆధారాలు లభించలేదు. చుట్టుపక్కల వారిని విచారిస్తే మృతుడు మంగళవారం రాత్రి తాగి అక్కడ పడిపోయి ఉన్నాడని చెప్పారు. మత్తు వదిలాక వెళ్లిపోతాడని భావించిన స్థానికులు ఎంతకూ లేవకపోవడంతో చనిపోయినట్లు గుర్తించి 100డయల్ చేసి సమాచారం అందించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా జనరల్ ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.


చికిత్స పొందుతూ మరో వ్యక్తి..



హైటెక్ సిటీ, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): గుర్తుతెలియని వ్యక్తిని ఆటో ఢీకొట్టిన ఘటనలో వ్యక్తికి తీవ్రగాయాలై ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. మాదాపూర్ ఎస్‌ఐ బాల్‌రామ్ తెలిపిన వివరాల ప్రకారం.. సుమారు 35 ఏళ్ల వయస్సు గల వ్యక్తిని ఈ నెల 13న రాత్రి తాడి కాంపౌండ్ సిగ్నల్ నుంచి పర్వత్‌నగర్ వైపు ఓ వ్యక్తి నడుచుకుంటూ వెళ్తున్నాడు. వెనుక నుంచి అతివేగంగా ఆటో నడుపు కుంటూ వచ్చిన అతడిని ఢీకొట్టి వెళ్లిపోయాడు. స్థానికుల సమాచారం మేరకు 108 సిబ్బంది అక్కడకు చేరుకుని ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. అయితే అతడు చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందినట్లు ఎస్‌ఐ బాల్ రామ్ తెలిపారు. అతడి కుడిచేతిపై హిందీలో మహదేవ్ అనే అక్షరాలు ఉన్నాయని, వివరాలు తెలిసిన వారు మాదాపూర్ పోలీసులకు 87126 63119 నంబర్‌లో సమాచారం ఇవ్వాలని కోరారు.

వ్యవసాయ రంగంలో మహిళల పాత్ర గొప్పది

రాజేంద్రనగర్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): వ్యవసాయ రంగంలో మహిళలు వెన్నెముక లాంటివారని, వీరి పాత్ర చాలా గొప్పదని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ప్లాంట్ హెల్త్ మేనేజ్‌మెంట్ (ఎన్‌ఐపీహెచ్‌ఎం) డైరెక్టర్ జనరల్ డాక్టర్ టి.సాగర్ హనుమాన్ సింగ్ అన్నారు. రాజేంద్రనగర్‌లోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అగ్రికల్చరల్ ఎక్స్‌టెన్షన్ మేనేజ్‌మెంట్ (మెనేజ్)లో బుధవారం మహిళా కిసాన్ దివస్‌ను నిర్వహించారు. సంపన్న దేశం కోసం మహిళా రైతును సాధికారపరచడం అనే ఇతి వృత్తంతో మేనేజ్‌లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్ నుంచి 80 మంది మహిళా పారిశ్రామిక వేత్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. రోజువారీ వ్యవసాయ కార్యకలాపాల నుంచి వ్యవసాయ ఉత్పత్తుల సేకరణ, మార్కెటింగ్ వరకు అన్ని దశలలో చురుకుగా మహిళా రైతులు, మహిళా పారిశ్రామిక వేత్తలు పనిచేస్తున్నారన్నారు. మహిళా పారిశ్రామిక వేత్తలు, రైతులు నమ్మకంగా ముందుకు సాగాలన్నారు. కాన్ఫడరేషన్ ఆఫ్ విమెన్ ఎంటర్‌ప్రెన్యూర్స్ తెలంగాణ చాప్టర్ అధ్యక్షురాలు, జాతీయ జాయింట్ సెక్రటరీ చేతనా జైన్ మాట్లాడుతూ.. మహిళల నేతృత్వంలోని సంస్థలను బలోపేతం చేయడానికి వ్యాపార ఉత్పత్తులను ప్రదర్శించడం, సహకారాన్ని పెంపొందించడం వంటి ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. మహిళా రైతులు, పారిశ్రామిక వేత్తలు మారుతున్న సమాజానికి అనుగుణంగా మారాలన్నారు. అనంతరం మహిళా సాధికారత గురించి రాసిన పుస్తకాని ఆవిష్కరించారు. భవ్యత జైన్, ఉజ్వల గణేశ్ రౌత్, డాక్టర్ వినీత కుమారి పాల్గొన్నారు.



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న డాక్టర్ సాగర్ హనుమాన్ సింగ్, మహిళా అధికారులు

నేడు టీయూడబ్ల్యూజే సర్వసభ్య సమావేశం

షాపూర్‌నగర్, అక్టోబర్ 15(ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం టీయూడబ్ల్యూజే జనరల్ బాడీ సమావేశం గురువారం సూరారంలోని విశ్వకర్మ కాలనీలోని వీవీపీ ఫంక్షన్‌హాల్‌లో జరుగుతుందని సంఘం జిల్లా అధ్యక్షుడు గడ్డమీది బాలరాజు బుధవారం ఒక ప్రకటలో తెలిపాడు. ఉదయం 10 గంటలకు నిర్వహించే సమావేశానికి సభ్యులందరూ తప్పక హాజరు కావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో నూతన కార్యవర్గం ఎంపిక, జర్నలిస్టుల సమస్యలపై చర్చించనున్నట్లు తెలిపారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎం.చంద్రకాంత్ తదితరులు

విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్న ప్రభుత్వం

షాపూర్‌నగర్, అక్టోబర్ 15(ఆంధ్రజ్యోతి): ఈనెలలో నిర్వహించనున్న యూఎస్‌ఎఫ్ఐ రాష్ట్ర ప్రథమ మహాసభల పోస్టర్‌ను బుధవారం మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు ఎం.చంద్రకాంత్ ఆవిష్కరించారు. సూరారం డివిజన్‌లోని షాపూర్‌నగర్ ఐటీఐ కాలేజీలో జరిగిన ఈ కార్యక్రమంలో చంద్రకాంత్ మాట్లాడుతూ, ఈనెల 25, 26, 27 తేదీల్లో నిజామాబాద్ జిల్లాలో రాష్ట్ర మహాసభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మహాసభల్లో తెలంగాణ రాష్ట్రం ఎదుర్కొంటున్న విద్యారంగ సమస్యలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలను చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపకల్పన చేస్తామన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసిందన్నారు. విద్యార్థులను నిర్లక్ష్యం చేస్తూ పెం డింగ్ స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్, గురుకులాల సొంత భవనాలు వంటి హామీలను అమలు పర్చడంలో విఫలమైందని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఖుషీ, నాయకులు రవి, కిరణ్ పాల్గొన్నారు.


మార్కెట్ రోడ్డులో పేరుకుపోయిన చెత్త

చెత్త తొలగింపులో నిర్లక్ష్యం.. అవస్థలు పడుతున్న జనం

షాపూర్‌నగర్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): నిత్యం రద్దీగా ఉండే షాపూర్‌నగర్ మార్కెట్ రోడ్డులోని సీఎంఆర్ స్కూల్ ముందు పేరుకుపోతున్న చెత్తను తొలగించడంలో అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. షాపూర్‌నగర్ మార్కెట్ రోడ్డు నుంచి రైతుబజార్‌కు వెళ్లే రోడ్డులో పారిశుధ్య కార్మికులు చెత్తను డంపింగ్ చేసి తర్వాత ఇక్కడి నుంచి తరలిస్తారు. అయితే,వారాల తరబడి చెత్తను తొలగించకపోవడంతో గుట్టలుగా పేరుకుపోయి దుర్గంధం వెద జల్లుతోంది. దీంతో ఈ రోడ్డున వెళ్లేవారు దుర్వాస భరించలేక ముక్కు మూసుకొని వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది. డంపింగ్ చేసిన వెంటనే చెత్తను ఇక్కడి నుంచి తరలించేలా సంబంధిత అధికారులు చూడాలని స్థానికులు కోరుతున్నారు.

హాష్ ఆయిల్ విక్రయ ముఠా అరెస్ట్

● ఐదుగురి అరెస్టు, 1350 గ్రాముల 'సరుకు' స్వాధీనం

హైదరాబాద్‌సిటీ, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): ఏపీ, ఒడిశా బార్డర్ నుంచి హాష్ ఆయిల్‌ను గుట్టుగా రవాణా చేసి నగరంలో విక్రయిస్తున్న ముఠా ఆటకట్టించారు ఈస్టుజోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు. మొత్తం ఐదుగురు నిందితులను అరెస్టు చేశారు. వారిలో ఇద్దరు స్మగ్లర్స్ కాగా.. ముగ్గురు వినియోగదారులు. వారి నుంచి 1350 గ్రాముల హాష్ ఆయిల్‌ను స్వాధీనం చేసుకున్నారు. టాస్క్‌ఫోర్స్ అడిషనల్ డీసీపీ అందె శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం.. కడప జిల్లాకు చెదిన కేతబోయిన సంజయ్‌కుమార్, కర్నూలుకు చెందిన అబ్బనాగన్న బతుకుదెరువు కోసం నగరానికి వచ్చి పెయింటింగ్, రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారు. స్నేహితుల ద్వారా గంజాయి, హాష్ ఆయిల్ వంటి మాదక ద్రవ్యాలకు అలవాటుపడ్డారు. ఈ క్రమంలో దాన్నే అలవాటుగా మార్చుకొని అధిక మొత్తంలో డబ్బు సంపాదించాలని పథకం వేశారు. అనుకున్నదే తడవుగా ఏపీ, ఒడిశా రాష్ట్రాల నుంచి గంజాయి తైలం (హాష్ ఆయిల్) ఎక్కువ మొత్తంలో తెప్పించి నగరంలోని కస్టమర్స్‌కు విక్రయిస్తున్నారు. విశ్వసనీయ సమాచారం అందుకున్న ఈస్టుజోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు నిందితుల కదలికలపై నిఘా పెట్టారు. బుధవారం గౌలిగూడ పరిధిలోని సీబీఎస్ బస్‌స్టేషన్ సమీపంలో వినియోగదారులకు హాష్ ఆయిల్‌ను అందజేస్తున్నట్టు తెలుసుకొని అఫ్జల్‌గంజ్ పోలీసులతో కలిసి దాడి చేశారు. ఇద్దరు స్మగ్లర్స్‌తో పాటు.. మరో ముగ్గురు వినియోగదారులు మహేష్, ఇర్ఫాన్, లోకేష్‌ను అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ. 7లక్షల విలువైన 1350 గ్రాముల హాష్ ఆయిల్‌ను స్వాధీనం చేసుకున్నారు. చిన్న డబ్బాల్లో నింపిన హాష్ ఆయిల్‌ను ఒక్క గ్రాము రూ. 500 చొప్పున విక్రయిస్తున్నట్టు పోలీసుల విచారణలో తేలింది.



నిందితులు, పోలీసులు స్వాధీనం చేసుకున్న హాష్ ఆయిల్ డబ్బాలు



సజ్జనార్‌ను కలిసి వినతిపత్రం అందజేస్తున్న రాష్ట్ర హోంగార్డుల అసోసియేషన్ ప్రతినిధులు

హోంగార్డుల సమస్యలు పరిష్కరించాలి

హైదర్‌నగర్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన వీసీ సజ్జనార్‌ను బుధవారం రాష్ట్ర హోంగార్డులు అసోసియేషన్ ప్రతినిధులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని హోంగార్డుల సర్వీసులను క్రమబద్ధీకరించే విషయంలో ముఖ్యమంత్రి, ఉన్నతాధికారులు చొరవ చూపేలా చూడాలని ఆయన్ను కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేషన్ ఉపాధ్యక్షుడు హనుమంత్‌రెడ్డి, పీఆర్వో రాజేందర్‌ప్రసాద్, ట్రెజరీ గోపాల్‌నాయక్, సీనియర్ నాయకులు రాజేందర్‌రెడ్డి, హైదరాబాద్ సిటీ హోంగార్డు అధ్యక్షుడు ఏడుకొండలు, సీనియర్ నాయకులు బొక్క గోపాల్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

యథేచ్ఛగా ఓవర్ లోడింగ్



కుత్బుల్లాపూర్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి) : జీడిమెట్ల ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో టిప్పర్లు, ట్రాక్టర్ల యజమానులు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు. టిప్పర్లలో పరిమితికి మించి బాడీపైన రెండు ఫీట్ల ఎత్తులో ఇసుకను తరలిస్తున్నారు. గాలికి ఇసుక ఎగిరి వెనకాల వచ్చే వాహనదారుల కళ్లల్లో పడుతోందని, కొందరు కింద పడిపోయే అవకాశముందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి ఓవర్ లోడింగ్ వ్యవస్థను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.


ఇంటి నంబర్ 49-350 వద్ద రోడ్డు కుంగిపోయి గుంతగా మారిన దృశ్యం


ట్రీ పార్కు సమీపంలో శిథిలమైన రోడ్డు


కంకర తేలిన రోడ్డు

ప్రమాదకరంగా అంతర్గత రోడ్లు

● మధ్యలో కుంగిన రోడ్డు

● అవస్థలు పడుతున్న బాల్‌రెడ్డినగర్‌వాసులు

కుత్బుల్లాపూర్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని బాల్‌రెడ్డినగర్‌లో అంతర్గత రహదారులు అధ్వానంగా మారాయి. కంకర తేలి గుంతలుపడి ప్రమాదకరంగా తయారైన ఈ రోడ్లపై రాకపోకలు సాగించేందుకు ప్రజలు నరకయాతన పడుతున్నారు. ప్రజలకు కనీస వసతులు కల్పించాల్సిన అధికారులు అసలు ఇక్కడ ఉన్నారా... లేదా? అనే ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి. ప్రధానంగా ఇంటి నంబర్ 49-350 సమీపంలో రోడ్డు మధ్యలో కుంగిపోవడంతో పాదచారులు అందులో పడిపోతున్నారని స్థానికులు చెప్తున్నారు.

● అదే విధంగా ట్రీ పార్కు నుంచి పద్మానగర్ ఫేజ్-1కు వెళ్లే రోడ్డు శిథిలమైంది. గతంలో డ్రైనేజీ పైప్‌లైన్ వేయించిన అధికారులు ప్యాచ్ వర్క్ చేయకపోవడంతో కంకర తేలింది. ఈ రోడ్లలో వాహనదారులు, పాదచారులు ప్రయాణించేందుకు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఈ రోడ్లకు మరమ్మతులు చేయించాలని స్థానికులు కోరుతున్నారు.


మహిళా సాధికారతపై రాసిన పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న డాక్టర్ సాగర్ హనుమాన్ సింగ్

వ్యవసాయ రంగానికి మహిళలు వెన్నెముక

రాజేంద్రనగర్, అక్టోబరు 15(ఆంధ్రజ్యోతి): వ్యవసాయ రంగానికి మహిళలు వెన్నెముక లాంటివారని, వీరి పాత్ర చాలా గొప్పదని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ప్లాంట్ హెల్త్ మేనేజ్‌మెంట్ (ఎన్‌ఐపీహెచ్‌ఎం) డైరెక్టర్ జనరల్ డాక్టర్ టి.సాగర్ హనుమాన్ సింగ్ అన్నారు. రాజేంద్రనగర్‌లోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అగ్రికల్చరల్ ఎక్స్‌టెన్షన్ మేనేజ్‌మెంట్ (మెనేజ్)లో బుధవారం మహిళా కిసాన్ దివస్‌ను నిర్వహించారు. సంపన్న దేశం కోసం మహిళా రైతును సాధికారపరచడం అనే ఇతివృత్తంతో మేనేజ్‌లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్ నుంచి 80 మంది మహిళా పారిశ్రామికవేత్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కాన్ఫడరేషన్ ఆఫ్ విమెన్ ఎంటర్‌ప్రెన్యూర్స్ తెలంగాణ చాప్టర్ అధ్యక్షురాలు, జాతీయ జాయింట్ సెక్రటరీ చేతనా జైన్ మాట్లాడుతూ, మహిళల నేతృత్వంలోని సంస్థలను బలోపేతం చేయడానికి వ్యాపార ఉత్పత్తులను ప్రదర్శించడం, సహకారాన్ని పెంపొందించడం వంటి ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. కార్యక్రమంలో వివిధ రంగాల నిపుణులు భవ్యత బెన్, ఉజ్వల గణేశ్ రౌత్, డాక్టర్ వినీత కుమారి పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం : ఎమ్మెల్యే

దుండిగల్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్నామని బీఆర్ఎస్ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని సౌరెగూడెంలో రూ. 17 లక్షలతో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ హాల్‌ను స్థానిక నాయకులతో కలిసి బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఈ కమ్యూనిటీహాల్ వల్ల కాలనీవాసులకు ఎంతో ఉపయోగంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు జక్కుల కృష్ణ యాదవ్, సాయియాదవ్, మహేందర్ యాదవ్, బాల్‌రాజ్, శ్రీశైలం, వీరాస్వామి, శ్రీను పాల్గొన్నారు.


కొబ్బరికాయ కొట్టి కమ్యూనిటీహాల్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వివేకానంద్

రోడ్డు ప్రమాదానికి గురైన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి



హైటెక్ సిటీ, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): గుర్తుతెలియని వ్యక్తిని ఆటో ఢీకొట్టిన ఘటనలో వ్యక్తికి తీవ్రగాయాలై ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. మాదాపూర్ ఎస్ఐ బాల్‌రామ్ తెలిపిన వివరాల ప్రకారం.. సుమారు 35 ఏళ్ల వయస్సు గల వ్యక్తిని ఈ నెల 13న రాత్రి తాడి కాంపౌండ్ సిగ్నల్ నుంచి పర్వత్‌నగర్ వైపు ఓ వ్యక్తి నడుచుకుంటూ వెళ్తున్నాడు. వెనుక నుంచి అతివేగంగా ఆటో నడుపు కుంటూ వచ్చిన అతడిని ఢీకొట్టి వెళ్లిపోయాడు. స్థానికుల సమాచారం మేరకు 108 సిబ్బంది అక్కడకు చేరుకుని ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. అయితే అతడు చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందినట్లు ఎస్ఐ బాల్ రామ్ తెలిపారు. అతడి కుడిచేతిపై హిందీలో మహదేవ్ అనే అక్షరాలు ఉన్నాయని, వివరాలు తెలిసిన వారు మాదాపూర్ పో లీసులకు 87126 63119 నంబర్‌లో సమాచారం ఇవ్వాలని కోరారు.

వాల్వ్ లీకేజీతో తాగునీరు వృథా

పేట్‌బషీరాబాద్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్ గ్రామం నుంచి సుభాష్‌నగర్‌కు వెళ్లే చౌరస్తాలో తాగు నీటి వాల్వ్ నుంచి నీరు లీకేజీ అవుతోంది. నెలలు తరబడి నీరు ఇలా వృథాగా పోతున్నా అధికారులతో పాటు నీటిని సరఫరా చేసే సిబ్బంది కూడా పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. రోడ్డుపై పారుతున్న నీటి లోంచి వాహనాలు వెళ్లడంతో చెత్తాచెదారం తాగునీటి మ్యాన్‌హోల్‌లో చేరి నీరు కలుషితమవుతోందని, ఆ నీరు తమ ఇళ్లకు సరఫరా అవుతుండటంతో అనారోగ్యం పాలవుతున్నామని పలువురు వాపోతున్నారు. అధికారులు స్పందించి వాల్వ్‌కు మరమ్మతులు చేయాలని స్థానికులు, వాహనదారులు కోరుతున్నారు.


రోడ్డుపై పారుతున్న తాగునీరు

దుండిగల్ 'డబుల్' ఇళ్లలో డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలి: సీపీఎం

దుండిగల్, అక్టోబరు 15(ఆంధ్రజ్యోతి) : దుండిగల్ డబుల్‌బెడ్ రూమ్ ఇళ్లల్లో డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉందని సీపీఎం పార్టీ దుండిగల్, గండిమైసమ్మ మండల కార్యదర్శి బొడిగ లింగస్వామి అన్నారు. బుధవారం ఆయన పార్టీ నాయకులతో కలిసి దుండిగల్ డబుల్‌బెడ్ రూమ్ ఇళ్లను పరిశీలించారు. స్థానికులను అక్కడ నెలకొన్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, డ్రైనేజీ మొత్తం నిండిపోయి, రోడ్డుపై పారుతూ దుర్వాసన వస్తోందని, దీంతో డబుల్ ఇళ్ల నివాసితులు అనారోగ్య పాలవుతున్నారన్నారు. అదే కాకుండా పారిశుధ్యం, మంచి నీటి సమస్య తీవ్రంగా ఉందని దుండిగల్ కమిషనర్ వెంకటేశ్వరనాయక్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. త్వరలోనే ఈ సమస్యకు పరిష్కారం చూపుతామని వారికి ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు దివ్య, జ్యోతి, లక్ష్మి, సుజాత, సమరిన్, విజయలక్ష్మి, ముంతాజ్‌బేగం, అస్మాఖాన్ తదితరులు పాల్గొన్నారు.


కమిషనర్ వెంకటేశ్వరనాయక్‌ను కలిసి వినతి పత్రం అందజేస్తున్న లింగస్వామి


గవర్నర్ జిష్ణుదేవ్‌తో జేఎన్‌టీయూ, స్వీడన్ యూనివర్సిటీల ప్రతినిధులు

జేఎన్‌టీయూను సందర్శించిన స్వీడన్ బీటీహెచ్ వర్సిటీ ప్రతినిధులు

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): జేఎన్‌టీయూతో రెండు దశాబ్దాల ప్రయాణం ఫలప్రదంగా కొనసాగుతోందని స్వీడన్‌లోని బీటీహెచ్ (బ్లెకింగ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ) వైస్ చాన్స్‌లర్ హెన్రిక్ జాన్సన్ అన్నారు. ఇంటిగ్రేటెడ్ డబుల్ డిగ్రీ కోర్సుల కోసం జేఎన్‌టీయూతో ఎంఓయూ కుదుర్చుకొని 20 ఏళ్లయిన నేపథ్యంలో వీసీ సహా పలువురు స్వీడన్ అధికారులు బుధవారం జేఎన్‌టీయూను సందర్శించారు. వీసీ హెన్రిక్ మాట్లాడుతూ.. భవిష్యత్తులో డిమాండ్ ఆధారిత పరిశోధనల కోసం రెండు సంస్థలు మరింత సహకారాన్ని అందిపుచ్చుకునేందుకు సిద్ధంగా ఉన్నట్లు స్పష్టం చేశారు. అలాగే, జేఎన్‌టీయూ విద్యార్థులతో సమావేశమైన స్వీడన్ వర్సిటీ డిప్యూటీ వైస్ చాన్స్‌లర్ ఎవా లోవ్‌స్టాల్ మాట్లాడుతూ.. మూడున్నరేళ్ల పాటు జేఎన్టీయూలో చదివి ఏడాదిన్నర విద్యాభ్యాసం కోసం స్వీడన్ వచ్చిన విద్యార్థులు అద్భుతమైన పనితీరును కనబరుస్తున్నారని చెప్పారు. ఐడీడీఎంపీ కోర్సులోని పాఠ్యాంశాలు, స్వీడిష్ భాషా అవసరాలు, నివాస, పని అనుమతులు, ఉపాధి అవకాశాలు, పరిశ్రమల సహకారం, ఆవిష్కరణలకు సంబంధించిన విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు స్వీడన్ ప్రతినిధులు జవాబిచ్చారు.

జేఎన్‌టీయూ వీసీ కిషన్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. జేఎన్‌టీయూతో బీటీహెచ్ 20ఏళ్ల విద్యా సహకారాన్ని పూర్తి చేసుకోవడం చిరస్మరణీయ సందర్భమన్నారు. ఈ భాగస్వామ్యాన్ని భవిష్యత్తులో మరింత ముందుకు తీసుకెళ్లాలని ఆశాభావం వ్యక్తం చేశారు. బీటీహెచ్ ప్రతినిధుల బృందంతో జరిగిన సమావేశంలో జేఎన్‌టీయూ రెక్టార్ విజయకుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు, ప్రిన్సిపాల్ నరసింహారెడ్డి, అకడమిక్ అండ్ ప్లానింగ్ డైరెక్టర్ కామాక్షి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం స్వీడన్ ప్రతినిధుల బృందంతో పాటు జేఎన్‌టీయూ ఉన్నతాధికారులు రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను మర్యాదపూర్వకంగా కలిశారు.

కొత్త ప్లాస్టిక్ పోల్స్ ఏర్పాటు ఎన్నడో?

● విరిగిపోయిన రోడ్డుపైన పోల్స్

● ప్రమాదాలకు గురవుతున్న ద్విచక్రవాహనదారులు

గాజులరామారం, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదాలు జరగకుండా జీడిమెట్ల ట్రాఫిక్ పోలీసులు గాజులరామారం మల్లారెడ్డినగర్ ప్రధాన రోడ్డు మధ్యలో ప్లాస్టిక్ పోల్స్‌ను ఏర్పాటు చేశారు. వాహనదారులు అతి వేగంగా వచ్చి వాటిని ఢీకొట్టడంతో విరిగి పోయాయి. సుమారు 4 నెలలు గడుస్తున్నా అధికారులు ఇంత వరకు వాటిని మళ్లీ ఏర్పాటు చేయకపోవడంతో ద్విచక్ర వాహనదారులు వేగంగా వస్తూ ప్రమాదాల బారిన పడుతున్నారు. తమ విజ్ఞప్తి మేరకు విరిగిపోయిన ఈ పోల్స్ స్థానంలో కొత్తవి ఏర్పాటు చేస్తామని గతంలో హామీ ఇచ్చిన అధికారులు నేటి వరకూ ఏర్పాటు చేయలేదని స్థానికులు తెలిపారు. అసలే ఇరుకైన రోడ్డు వల్ల ఉదయం, సాయంత్రం వేళల్లో వాహనాల రద్దీ ఎక్కువగా ఉంటోంది. దీనికి తోడు ద్వారకానగర్ కమాన్ వద్ద యూటర్న్ ప్రమాదకరంగా ఉండడం వల్ల వాహనాలు రోడ్లపైనే 20 నిమిషాలు పాటు ఆగాల్సి వస్తోందని స్థానికులు వాపోతున్నారు. ఆ మూలమలుపు వద్ద ప్రమాదాలు జరగకుండా హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేసి, విరిగిన పోల్స్ స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.



రోడ్డు మధ్యలో విరిగిన ప్లాస్టిక్ పోల్స్

త్వరలో స్టీల్‌బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభం

ఈ రోడ్డులో ట్రాఫిక్ మళ్లింపుపై కుత్బుల్లాపూర్ సర్కిల్ , అల్వాల్ ట్రాఫిక్ పోలీసుల కసరత్తు

పేట్‌బషీరాబాద్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): స్టీల్ బ్రిడ్జి పనులను త్వరలోనే ప్రారంభించనున్నట్లు తెలుస్తుంది. ఈ దారిలో వాహనాల రాకపోకల మళ్లింపుపై మేడ్చల్ ట్రాఫిక్ పోలీసులు కసరత్తు చేస్తున్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని మేడ్చల్ నుంచి వచ్చే భారీ వాహనాలు దూలపల్లి గ్రామంలోని ఎన్టీఆర్ విగ్రహం చౌరస్తా నుంచి జీడిమెట్ల మీదుగా షాపూర్‌నగర్ ప్రధాన రహదారికి వెళ్లి రావచ్చు.

● అల్వాల్‌లోని హైటెన్షన్ లైన్ రోడ్డులోని కాలనీలు, పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రేటెడ్ కమ్యూనిటీస్ కాలనీల ప్రజలు పైప్‌లైన్ రోడ్డు నుంచి వచ్చే వారు మయూరి బార్ రెస్టారెంట్ ముందు నుంచి సుభాష్‌నగర్ లాస్ట్ బస్టాప్ నుంచి రంగ భుజంగ మీదుగా సుచిత్రకు వెళ్లే ప్రధాన రహదారికి రావచ్చు. అలాగే, జీడిమెట్ల గ్రామం నుంచి గోదావరి హోమ్స్, సుచిత్ర నుంచి కుత్బుల్లాపూర్‌కు వెళ్లే విధంగా జీహెచ్ఎంసీ, పోలీస్ అధికారులు చర్యలు తీసుకుంటున్నట్లు సమాచారం.

● ఈ దారుల్లో ట్రాఫిక్ మళ్లింపులు చేస్తే ఉద్యోగస్తులు, కార్మికులు, విద్యార్థులు రంగా భుజంగ థియేటర్ పైప్‌లైన్ రోడ్డు నుంచి వెళ్లే ప్రయాణికులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లను చేసుకొని, ట్రాఫిక్‌లో ఇబ్బందులు పడకుండా తమ గమ్య స్థానాలకు చేరుకునే విధంగా మార్గాలను ఎంచుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.



● పైప్‌లైన్ రోడ్డు మీదుగా ప్రయాణం చేసే వారికి నాలాపై స్టీల్ బ్రిడ్జి నిర్మించకపోవడంతో పది అడుగుల రోడ్డు మాత్రమే ఉండటంతో ట్రాఫిక్ కష్టాలు తప్పడం లేదు. 2022లో ఎస్ఆర్‌డీపీ ప్రాజెక్టు కింద రూ. 56 కోట్లు నిధులు ఈ ప్రాంతానికి మంజూరయ్యాయి. స్టీల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని పలువురు ప్రయాణికులు, బీజేపీ నాయకులు బ్రిడ్జి వద్ద ఆందోళన చేపట్టి కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయంలో ప్రతీ సోమవారం జరిగే ప్రజావాణిలో వినతి పత్రాలను సమర్పించారు. ఈ నేపథ్యంలో అధికారులు స్టీల్ బ్రిడ్జి నిర్మాణం పనుల కోసం ట్రాఫిక్ దారి మళ్లింపునకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిసింది.

బ్రిడ్జి నిర్మించి 100 ఫీట్ల రోడ్డుగా విస్తరించాలి

ఈ రహదారిలో ట్రాఫిక్ రోజు రోజుకూ పెరుగుతోంది. పెరిగిన వాహనాలకు అనుగుణంగా రోడ్డును విస్తరించడంతో పాటు రోడ్డును ఎవ్వరూ ఆక్రమించకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి. స్టీల్ బ్రిడ్జి నిర్మాణంతో గ్రేటర్ హైదరాబాద్‌లోని వివిధ ప్రాంతాల నుంచి మేడ్చల్, కరీంనగర్, నిజామాబాద్, సిద్దిపేట తదితర హైవే రహదారులకు దగ్గర అవుతుంది. అధికారులు తక్షణమే ట్రాఫిక్ మళ్లింపునకు అవసరమైన పనులను మొదలు పెట్టాలి.

పులి బలరామ్, బీజేపీ జీడిమెట్ల డివిజన్ మాజీ అధ్యక్షుడు

రాత్రి వెలగవ్!

●అధ్వానంగా స్ట్రీట్‌లైట్ల నిర్వహణ

పేట్‌బషీరాబాద్, అక్టోబరు 15 (ఆంధ్ర జ్యోతి) : జీడిమెట్ల డివిజన్‌లోని పలు కాలనీల్లో వీధి దీపాల నిర్వహణ అధ్వానంగా ఉంది. పట్టపగలు వెలుగుతూ రాత్రి పూట పని చేయడం లేదు. దీంతో రాత్రిపూట రోడ్లపై బిక్కు బిక్కు మంటూ వెళ్లాల్సి వస్తోందని ఆయా కాలనీల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పగటి పూ ట వెలగకుండా చేసి విద్యుత్‌ను ఆదా చేద్దామన్న ఆలోచన అధికారులకు లేకపోవడం విడ్డూరంగా ఉందని స్థానికులంటున్నారు. బుధవారం వినాయక్‌నగర్ ప్రధాన రహదారి ప క్కనే వెలుగుతున్న స్ట్రీట్ లైట్లను చూసిన పలువురు అధికారులపై తీరుపై మండి పడుతున్నా రు. ఉన్నతాధికారులు స్పందించి రాత్రి వేళల్లో వీధి దీపాలు వెలిగేలా చూడాలని కోరుతున్నారు.


వినాయక్‌నగర్‌లో పగలే వెలుగుతున్న వీధి దీపం